## క్లుప్తంగా

### ఏబీఎస్‌కే అధ్యక్షురాలిగా హేమలత


గాదె హేమలత

ఖమ్మం స్పోర్ట్స్: ఆల్ భారత్ షోటోఖాన్ కరాటే (ఏబీఎస్‌కే) ఆర్గనైజింగ్ అధ్యక్షులిగా ఖమ్మంకు చెందిన గాదె హేమలతను నియమించినట్లు ఏబీఎస్‌కే ఇండియా చీఫ్ మాస్టర్ గోపతి సైదులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు హేమలత ఈ పదవీలో నాలుగేళ్లపాటు కొనసాగనున్నారన్నారు. ఆమె ఖమ్మం నుంచి తొలిసారిగా ఎంపిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

### కుట్టు మిషన్ అందజేత


కుట్టు మిషన్ అందిస్తున్న ఎంఈఓ చలపతిరావు

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని సింగారెడ్డిపాలెం పాఠశాలలో గ్రామానికి చెందిన కె.లక్ష్మీతిరపతమ్మకు ఖమ్మం రోటరీ క్లబ్ ఆధ్వర్యాన అందించిన కుట్టుమిషన్‌ను మంగళవారం మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### నివాళి


నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ నామా, మాజీ ఎమ్మెల్యే సండ్ర తదితరులు

తిరుమలాయపాలెం: మండలంలోని తాళ్లచెరువు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ జోగుపర్తి వెంకటేశ్వర్లు సోదరుడు జోగుపర్తి ప్రసాద్(65) మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు. ఈమేరకు మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, బీఆర్‌ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్‌కుమార్, బెల్లం వేణు తదితరులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను గుర్తు చేసుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

### భూగర్భ జలాల పెంపే లక్ష్యం

కామేపల్లి: భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా ఉపాధి పనులు చేపడుతున్నామని ఈజీఎస్ ఏపీఓ శ్రీరాణి అన్నారు. మంగళవారం కామేపల్లిలో చేపట్టిన ఉపాధి పనులను పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా కూలీలు చేసిన పనులకు సంబంధించిన కొలతలను పరిశీలించి కూలీల హాజరు, కొలతలు కచ్చితంగా పాటించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ప్రతి కూలీకి పని కల్పించడమే లక్ష్యమని, ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీరా రమేశ్‌నాయక్, టీఏ, సిబ్బంది పాల్గొన్నారు.

### నగరంలో సినిమాలు

| | |
|---|---|
| తిరుమల | హిట్: ది థర్డ్ కేస్ |
| వినోద | సింగిల్, రెట్రో, జింఖానా |
| సాయిరాం | జగదేకవీరుడు అతిలోక సుందరి, తండర్‌బోల్ట్స్ |
| ఆదిత్య | శుభం, అర్జున్ S/o వైజయంతి, జింఖానా |
| శ్రీనివాస | దేశముదురు, తుడారమ్ |

- ఖమ్మంగాంధీచౌక్

### ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

| కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో) | | ఆకుకూరల కట్టలు (రూ.ల్లో) | |
|---|---|---|---|
| టమాట | 18 | బచ్చలికూర | 4 |
| వంకాయ | 30 | | 20 |
| బెండకాయ | 26 | పాలకూర | 4 |
| పచ్చిమిర్చి | 40 | | 20 |
| కాకర | 56 | చుక్కకూర | 3 |
| బీర | 56 | | 20 |
| దొండ | 30 | తోటకూర | 4 |
| పొట్లకాయ | 40 | | 20 |
| చిక్కుడు | 108 | గోంగూర | 4 |
| గోరుచిక్కుడు | 46 | | 20 |
| క్యాబేజీ | 24 | మెంతికూర | 3 |
| క్యాలీఫ్లవర్ | 40 | | 20 |
| ఆలుగడ్డ | 28 | కొత్తిమీర | 1 |
| చామగడ్డ | 40 | | 30 |
| క్యారెట్ | 36 | పుదీన | 1 |
| క్యాప్సికం | 60 | | 20 |
| బీట్‌రూట్ | 30 | -ఖమ్మం వ్యవసాయం | |

# ప్రభుత్వ బాట పట్టేలా..


కరపత్రాలతో ప్రచారం చేస్తున్న ఎన్నెస్పీకాలనీ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం, ఉద్యోగులు

## ప్రవేశాల పెంపునకు కసరత్తు

- 'బడిబాట' ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయుల ముమ్మర ప్రచారం
- పోస్టర్లు, కరపత్రాలతో ఇంటింటికి..
- తల్లిదండ్రులను ఆకట్టుకునేలా ప్రయత్నాలు


మార్కులు సాధించిన విద్యార్థులతో పోస్టర్

ఖమ్మం సహకారనగర్: వేసవి సెలవులు వచ్చాయంటే చాలు నగరమైనా, పట్టణమైనా ఏ గల్లీకి వెళ్లినా పలు ప్రైవేట్ పాఠశాలల సిబ్బంది తమ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరుతున్న సందర్భాలున్నాయి. అలాంటి పరిస్థితులకు భిన్నంగా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మీ పిల్లలను మా పాఠశాలల్లో చేర్పించండి అంటూ ప్రచారం చేస్తుండడం గమనార్హం. ప్రతి ఏడాది బడిబాట కార్యక్రమం జూన్ నెలలో నిర్వహిస్తుండగా... ఈసారి ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ కమిటీల సహకారంతో ఈ ఏడాది ఇప్పటి నుంచే స్వచ్ఛందంగా బడిబాట నిర్వహిస్తున్నారు.

**ప్రచారం ఇలా...**

ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఫలితాలు.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం ఇలా అనేక రకాల అంశాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్తూ ప్రచారం వైపు ఉపాధ్యాయులు మొగ్గు చూపుతున్నారు. ఇంటింటికి వెళ్తూ మీ పిల్లలను మా పాఠశాలల్లో చేర్పించండి బాధ్యతగా చూసుకుంటాం, నాణ్యమైన విద్యనందిస్తామని హామీ ఇస్తుండడం గమనార్హం. ఏఐ ద్వారా విద్యాబోధన, విశాలమైన తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం, సురక్షితమైన తాగునీరు, అహ్లాదకరమైన చెట్లు, విశాలమైన ఆటస్థలం, ప్రతి తరగతికి సుశిక్షితులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన బోధన, 1 నుంచి 10వ తరగతి నాణ్యమైన ఇంగ్లిష్ బోధన, ప్రతినెలా తల్లిదండ్రుల సమావేశం.. ఇలా పలు అంశాలను అజెండాగా ఎంచుకుని ప్రచారం చేస్తున్నారు.

### పోస్టర్లు, కరపత్రాలు పంచుతూ..


ఎన్నెస్పీ కాలనీ పాఠశాల పంపిణీ చేస్తున్న కరపత్రం

తమ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల మార్కులు, వారి ఫొటోలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోని సౌకర్యాలను తెలియజేస్తూ కరపత్రాలు, చిన్నపాటి పోస్టర్లను ముద్రించారు. ఆ కరపత్రాలపై పాఠశాల పేరుతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ అని రాసి తల్లిదండ్రులను ఆకట్టుకునేలా ప్రయత్నం చేస్తున్నారు.

### ప్రవేశాల పెంపునకు కృషి..



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాం తదితర రకాల అంశాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి ప్రవేశాలు పెంచేలా ప్రయత్నం చేస్తున్నారు.

– శైలజలక్ష్మి, ఎంఈఓ, ఖమ్మం అర్బన్

## ప్రత్యామ్నాయ మార్గం చూపించండి

**ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి**


చిరువ్యాపారులతో మాట్లాడుతున్న కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణలో ఉపాధి కోల్పోతున్న చిరు వ్యాపారులకు మరో ప్రాంతంలో ఉపాధి కల్పించేలా ప్రత్యామ్నాయం చూపించాలని ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు సూచించారు. మంగళవారం రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణలో వ్యాపారాలు కోల్పోతున్న చిరు వ్యాపారులతో కలిసి ఎంపీ కేఎంసీ కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు సందర్భాల్లో రైల్వే స్టేషన్ సందర్శించినప్పుడు రోడ్డు ఇరుకుగా ఉండి ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి రోడ్డు విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించినట్లు తెలిపారు. రోడ్డు విస్తరణకు అడుగులు పడుతున్న వేళ స్థానికంగా ఉండే చిరువ్యాపారులకు జరిగే నష్టం తన దృష్టికి వచ్చిందన్నారు. వ్యాపారుల సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకరాగా.. వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించేందుకు అంగీకరించినట్లు ఎంపీ వివరించారు. రెండు రోజుల్లో రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ మేరకు ఎంపీకి చిరువ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు.

## డంపింగ్ యార్డుకు స్థల పరిశీలన..


స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఖమ్మంరూరల్: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల నుంచి సేకరించిన చెత్తను డంప్ చేయడానికి అవసరమైన స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ పి.రాంప్రసాద్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. మున్సిపల్ పరిధిలో ఇంత వరకు డంపింగ్ యార్డు లేకపోవడంతో చెత్తసేకరణ మందకొడిగా సాగింది. దీంతో పల్లెగూడెంలో రెవెన్యూ పరిధిలో గల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించినట్లు, ఈస్థలంలో డంపింగ్‌యార్డు నిర్మాణం చేపట్టనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ ప్రసాద్, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన స్తంభాద్రి బ్రహ్మోత్సవాలు


లక్ష్మీనరసింహ స్వామి

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని స్వయంభు దివ్యక్షేత్రం శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శ్రీమద్ వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం నిర్వహిస్తున్న వార్షిక పంచాహ్నిక బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. వైశాఖ శుద్ధ ద్వాదశి నుంచి ఆరు రోజుల పాటు వివిధ యాగాలు, ప్రత్యేక పూజలు, స్వామి వారి కల్యాణ మహోత్సవం వంటి కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహణరావు పర్యవేక్షణలో నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరీ ఈఓ కృతజ్ఞతలు తెలిపారు.

## వరదలను తట్టుకునేలా ఏర్పాట్లు చేయాలి


మాట్లాడుతున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మంమయూరిసెంటర్: వర్షాకాలంలో వచ్చే మున్నేరు వరదలను తట్టుకునేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య అధికారులకు సూచించారు. ఈమేరకు మంగళవారం కేఎంసీ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గతేడాది వచ్చిన వరదల కారణంగా ఇబ్బంది పడిన ప్రాంతాలపై పునఃసమీక్షించారు. ఈసందర్భంగా వరదల సమయాన ఎలాంటి సహాయక చర్యలు చేపట్టాలి, వరదల తర్వాత చేపట్టాల్సిన చర్యలపైన అధికారులతో చర్చించారు. మున్నేరు పరీవాహక ప్రాంతాలతో పాటు భారీ వర్షాలతో నగరంలో నీట మునిగే ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేసేందుకు అనుభవం ఉన్న అధికారులకు ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్ బాధ్యతలు అప్పగించి వార్డ్ ఆఫీసర్, శానిటరీ సూపర్‌వైజర్లను కలిపి ఒక బృందంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వరదలతో ప్రభావితమైన ప్రతి ఇంటికీ వెళ్లి డాక్యుమెంట్ తయారు చేసి వారంలోగా అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ముంపు ప్రాంతాల ప్రజలకు అన్ని సౌకర్యాలతో పునరావాస కేంద్రాలను సిద్ధం చేసుకునేందుకు కసరత్తు చేయాలన్నారు. డివిజన్లలో వలంటీర్లను నియమించి వరదలు వచ్చే ముందే ఇళ్ల నుంచి బయటకు తీసుకొచ్చేలా శిక్షణ ఇవ్వాలన్నారు. వర్షాకాలంలో కంట్రోల్ రూమ్ పటిష్టపరిచి ప్రతీ కాల్‌ను సూచనలు చేయాలన్నారు. ఈ సమీక్షలో డీఈఈ ధరణికుమార్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ వసుందర, శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'బ్లూమింగ్ మైండ్స్' విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులతో చైర్మన్, కరస్పాండెంట్ తదితరులు

ఖమ్మంఅర్బన్: ఖమ్మం బల్లేపల్లిలోని బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ(సీబీఎస్‌ఈ) విద్యార్థులు పది, 12వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ పి.అశోక్‌రెడ్డి తెలిపారు. పదో తరగతిలో 489 మార్కులతో పి.గౌతమ్ టాపర్‌గా నిలిచాడని, కె.జశ్వంత్‌కుమార్ 94శాతం, జి.స్వాతిక్‌గౌడ్ 93, వర్షిత్ 92, సాధిక్ 91.6, బి.విఘ్నేష్ 91 శాతం మార్కులు సాధించగా వంద శాతం ఉత్తీర్ణత నమోదైందని చెప్పారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంపీసీ నుంచి సీహెచ్.గణేష్, రియా, పూజానందిని, నేహాసృష్టన్, సాయితేజ్ 88శాతం, బైపీసీలో జేమ్స్ త్రివేణి 82శాతం మార్కులు సాధించిందని తెలిపారు. విద్యార్థులను చైర్మన్ భీరెడ్డి సత్యనారాయణరెడ్డి, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

**'వీవీసీ' విద్యార్థులు..**

రఘునాథపాలెం: రఘునాథపాలెంలోని వీ.వీ.సెంట్రల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సీబీఎస్‌ఈ పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారని సెక్రటరీ, కరస్పాండెంట్ రేఖల భాస్కర్ తెలిపారు. మొత్తం 140మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారని, 500 మార్కులకు పీ.ఎస్.ఎస్.అక్షిత 488, మణివి భానుదీప్ 486, వేద 484 మార్కులు టాపర్లుగా నిలిచారని వెల్లడించారు.

## పార్టీ పూర్వవైభవానికి కృషి

ఖమ్మం అర్బన్: ఖమ్మం నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ పూర్వవైభవం కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పార్టీ పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పేర్కొన్నారు. పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం నగరంలోని త్రీటౌన్ గుమస్తాల సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో తొలుత దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించగా.. నియోజకవర్గ పరిశీలకుడు కాపా కృష్ణమోహన్,నాయకులు విజయ్, సీతయ్య, సుధాకర్, పిన్ని నాగేశ్వరరావు, మురళి పాల్గొన్నారు.

## వెంకయ్య సేవలు ఆదర్శం

రఘునాథపాలెం: నేటి తరం కమ్యూనిస్టులకు కన్నెగంటి వెంకయ్య ఆదర్శమని సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అన్నారు. మండలంలోని చింతగుర్తి గ్రామ శివారులో గల వెంకయ్య స్మారక స్తూపం వద్ద మంగళవారం నిర్వహించిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి, ఒకే జెండాతో చివరిదాకా మమేకమై పోరాటం సాగించిన నిస్సహాయ రైతు కార్మికుడు వెంకయ్య జీవితమే యువతకు దిశానిర్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ జబ్బార్, మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి, నాయకులు పటాన్ రహీంఖాన్, శ్రీనివాసరావు, తిరపయ్య, కుమార్, నరేష్, మంగ, వెంకటేశ్వరరావు, హరినాయక్, షేక్ ఇమామ్, పాల్గొన్నారు.

## అమరవీరులకు నివాళిగా ర్యాలీ..


శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నేలకొండపల్లి: దేశ రక్షణకు అమరులైన వారి కోసం హనుమాన్ చాలీస్ భక్త బృందం ఆధ్వర్యాన మండలంలోని అనాసాగారంలో మోటార్ సైకిల్ ద్వారా శాంతి ర్యాలీ నిర్వహించారు. భారతమాతాకు జై, అమరవీరులకు జోహార్లు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి వారి సేవలను కొనియాడారు. కె.హనుమంతరావు, ఎస్.వెంకటేశ్వర్లు, టి.నాగేశ్వరరావు, జె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 16న అంబేడ్కర్ విగ్రహావిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎస్‌ఐ జగదీష్, నాయకులు

తిరుమలాయపాలెం: మండలంలోని హస్నాబాద్‌లో ఈ నెల 16న అంబేడ్కర్ విగ్రహావిష్కరణ చేయనున్న నేపథ్యాన ప్రతీ ఒక్క కార్యకర్త పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జై భీమ్ హస్నాబాద్ గ్రామ కమిటీ నాయకులు మంగళవారం కోరారు. తిరుమలాయపాలెంలో ఎస్‌ఐ కూచిపూడి జగదీష్ , ఎంపీడీఓ సిలార్‌సాహెబ్, తహసీల్దార్ సుధీర్‌లను కలిసి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాగి వెంకట్, యాతాకుల నాగేశ్వరావు, మాగి వెంకటయ్య, మాగి లక్ష్మయ్య, శ్రీను, పోలేపొంగు వెంకటేశ్వర్లు, అన్నబత్తుల వెంకటనారాయణ, కొమ్ము నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం


సమావేశంలో మాట్లాడుతున్న విక్రమ్

ఖమ్మం మామిళ్లగూడెం: పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అన్నారు. మంగళవారం ఖమ్మం సుందరయ్యభవన్‌లో నిర్వహించిన సీపీఎం ఖమ్మం టూటౌన్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఆర్భాటంగా ప్రజలకు ఆరు గ్యారంటీల హామీలిచ్చి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. భూమిలేని పట్టణ పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేస్తూ.. ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఉపాధి కరువై పట్టణ ప్రాంతాలకు వలస వచ్చిన పేదలకు ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేసి జీవనోపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యలపై ఈనెల 17న ఖమ్మం నగర కార్పొరేషన్ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టూటౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నర్రా రమేష్, జె.వెంకన్నబాబు, డి.వీరబాబు, రవీంద్ర, చిన్న హుస్సేన్, భద్రం, ఫకీరు సాహెబ్, మల్లికార్జున్ రెడ్డి, గుమ్మడి బిక్షం, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

- కామేపల్లి: ఈ నెల 20న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మండల అఖిలపక్ష రైతు సంఘం, తెలంగాణ రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం అఖిలపక్ష రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఆ సంఘం మండల అధ్యక్షుడు రాయల సత్యనారాయణ అధ్యతన నిర్వహించి తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో సమ్మెకు సంబంధించిన వినతి పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దుగ్గి కృష్ణ, ఆంతోటి అచ్చయ్య, మల్లెంపాటి శ్రీనివాసరావు, వరికోల్లు సైదులు, గాడిపల్లి రవి, బాదావత్ శ్రీనివాస్, ఏపూరి లతాదేవి, సకినాల శ్రీనివాస్, మంగీలాల్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.
- ఖమ్మంరూరల్: మండలంలోని వరంగల్‌క్రాస్‌లో జరిగిన సమావేశంలో సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటి సరళ అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీల పథకాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 19న పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని వాడవాడలా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు నండ్ర ప్రసాద్, పి.సంగయ్య, ఎస్.కృష్ణ, వి.నాగేశ్వరరావు, వి.సుదర్శన్‌రెడ్డి, షేక్.బషీరుద్దీన్, పి.మోహన్‌రావు, కారుమంచి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బుగ్గవీటి సరళ

- కూసుమంచి: సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పీవీ రమణ మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలో సమ్మె పోస్టర్లను విడుదల చేశారు. ప్రభుత్వాలు కార్మికుల పట్ల అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టేందుకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేడికొండ నాగేశ్వరరావు, గౌరవ సలహాదారు తాళ్లూరి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పడిశాల శేషయ్య, నాయకులు శ్రీనివాస్,ఉపేంద్రచారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

### అటెన్షన్ ప్లీజ్

## ప్రమాదకరంగా ప్రయాణం..


వేడుకకు వెళ్తున్న జనం


వ్యాన్‌లో జాతరకు..


పనులకు వెళ్తున్న కూలీలు

లారీలు, టక్కులు, వ్యాన్లలో ప్రజలు ప్రయాణించేందుకు ఎటువంటి అనుమతులు లేవు. ఇటువంటి వాహనాల్లో ప్రయాణించేటప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణనష్టం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అయితే ఇవేమి లెక్క చేయకుండా పెళ్లిళ్లు, జాతర, కూలీ పనుల నిమిత్తం లారీల్లో, వ్యాన్లలో జనాన్ని తరలిస్తున్నారు. అయినా పోలీసులు, రవాణాశాఖ అధికారులు కానీ చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారే తప్ప ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. ఇకనైనా ఇటువంటి ప్రయాణాలను నియంత్రించాల్సిన అవసరం ఉంది.

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్